# వైద్య నారాయణం





ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 06 / సంచిక : 3 / అక్టోబర్ - 2018 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం




## జీవనాడికి మూలం... మనుగడకు మార్గదర్శకం... మెదడు

### నిర్మాణాత్మక మెదడు పనితీరును నిర్ధారించే సరికొత్త వైద్యం

### భారత దేశంలో మొదటి సారి మన నారాయణలో అత్యాధునిక న్యూరో ఎలక్ట్రో ఫిజియాలజీ ల్యాబ్ ఆవిష్కారం



ప్రారంభిస్తున్న రాష్ట్ర శాసన సభాపతి డా॥ కోడెల శివప్రసాద్‌రావు

- ఇక్కడ సరికొత్త వైద్య ప్రపంచం కనిపిస్తోంది.
- నికోలెట్ సినర్జీ ఇ.డి.ఎక్స్. 8 ఛానల్, ఇ.ఎన్.యం.జి. పరికరం.
- నరాల, వెన్నుపూస, మెదడు గాయాలను సూక్ష్మస్థాయిలో తెలుసుకోవచ్చు.

అత్యాధునిక వైద్య విధానాలు, అంతర్జాతీయ వైద్య పరికరాలు కలిగిన నారాయణ మెడికల్ కళాశాల హాస్పిటల్‌లోని న్యూరాలజీ విభాగంలో మెదడు నరాల పనితీరును ఖచ్చితంగా నిర్ధారించే న్యూరో ఎలక్ట్రో ఫిజియాలజీ ల్యాబ్‌ను రాష్ట్ర శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాద్‌రావు గారు ప్రారంభించారు. నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్‌ను రాష్ట్రపురపాలక శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ గారితో కలసి ప్రారంభించిన అనంతరం ఆ ల్యాబ్‌లో అమర్చిన అత్యాధునిక వైద్య పరికరాలను కోడెల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను డాక్టర్‌గానే కాకుండా సీనియర్ రాజకీయవేత్తగా దేశవిదేశాల్లో ఎన్నో వైద్య సంస్థలను చూడటం జరిగిందని అయితే నారాయణ హాస్పిటల్‌లో అత్యాధునికంగా ఏర్పాటైన వైద్య పరికరాలు, విధానాలతో ఓ సరికొత్త వైద్య ప్రపంచం కనిపిస్తోందన్నారు. నిష్ణాతులైన వైద్య బృందంతోపాటు అంతర్జాతీయ స్థాయి వైద్య పరికరాలు కలిగిన ఈ హాస్పిటల్ ద్వారా సామాన్యులకు అత్యాధునిక వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చి ఒక వైద్యాలయంగా కీర్తిగడించడం విశేషమన్నారు. ఇక్కడ అందిస్తున్న వైద్య సేవల దృష్ట్యా ఇతర దేశాలకు చెందిన వారు కూడా ఇక్కడ వైద్య సేవలు పొందిన విషయం తనకు తెలుసని వారు కూడా సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు.

### ప్రపంచ స్థాయి వైద్య సేవలు ప్రజలకందేలా

ఈ సందర్భంగా నారాయణ మేనేజింగ్ డైరెక్టర్ డా॥ పి. సింధూర గారు మాట్లాడుతూ తమ వైద్య కళాశాలలో అత్యున్నత ప్రమాణాలతో విద్యాబోధన చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల



విడుదలైన ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 10 లోపు స్థానాలలో 8 స్థానాలు నారాయణ వైద్య విద్యార్థులు కైవసం చేసుకున్నారన్నారు. 1440 పడకలు, 23 ఆపరేషన్ థియేటర్లు, 26కు పైగా స్పెషాలిటీ విభాగాలు, 200 అత్యవసర చికిత్స పడకలు నారాయణ హాస్పిటల్ కలిగి ఉందన్నారు. అత్యున్నత ప్రమాణాలు కలిగిన ఆధునిక వైద్యసేవలను సామాన్యులకు అందుబాటులోకి తెచ్చేందుకు నారాయణ ఆరోగ్యమస్తు పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే నారాయణ మాతృసేవా పథకాన్ని ప్రారంభించి ఉచితంగా కాన్పులు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రప్రభుత్వ ఎన్టీఆర్ వైద్య సేవాపథకం ద్వారా వైద్య సేవలు అందించినందుకు నారాయణ హాస్పిటల్ రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో ఉందన్నారు. ప్రపంచస్థాయి వైద్య సేవలను పూర్తిగా ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషిచేస్తున్నామన్నారు.

### సూక్ష్మస్థాయిలో పరిశోధిస్తుంది..

ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ న్యూరాలజిస్ట్ ప్రొఫెసర్ డా॥ సంపత్ కుమార్ గారు మాట్లాడు తూ నారాయణ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ నందు న్యూరాలజి విభాగం ఆధ్వర్యంలో భారతదేశంలోనే అత్యున్నత



ప్రమాణాలు కలిగిన అధునాతన న్యూరో ఎలక్ట్రో ఫిజియాలజి ల్యాబ్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ ల్యాబ్ నందు Nicolet Synergy EDX-8 Channel ENMG మరియు NATUS 32 Channel Digital Video EEG, NATUS 64 Channel Video EEG, నర్వ్ కండక్షన్‌కు సంబంధించిన అధునాతన పరికరాలు అందుబాటులో ఉంటాయన్నారు. వాటి ప్రయోజనాల గురించి వివరిస్తూ, ఈ Nicolet Synergy EDX-8 Channel ENMG ఆధునిక ప్రమాణాలతో నిర్మించబడిన మెషీన్, దీని వలన మెదడు, నరాలు, వెన్నుపూస మరియు కండరాలకు సంబంధించిన సమస్యలకు


తరువాయి 2వ పేజీలో...


## రొట్టెల పండుగ భక్తుల కోసం నారాయణ ఉచిత వైద్య సేవలు



మత సామరస్యానికి ప్రతీక అయిన బారాషాహిద్ దర్గాలోని రొట్టెల పండుగ మహోత్సవానికి విచ్చేయు భక్తుల ఆరోగ్య పరిరక్షణకు, అత్యవసర చికిత్సల కొరకు నారాయణ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ వారు 5 రోజుల పాటు ఉచిత వైద్య శిబిరాన్ని దర్గా ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ శిబిరాన్ని గౌరవ రాష్ట్ర పురపాలక శాఖామాత్యులు డా॥ పొంగూరు నారాయణ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు రోజుల పాటు ఉదయం 8 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు స్పెషలిస్ట్ డాక్టర్ల పర్యవేక్షణలో ఈ ఉచిత వైద్య శిబిరం అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డా॥ పి. సింధూర గారు మాట్లాడుతూ దేశ నలుమూలల నుంచి రొట్టెల పండుగ


తరువాయి 2వ పేజీలో...



2వ పేజీలో... మాతృసేవా పథకం
3వ పేజీలో... తెలుసుకుందాం... పేగుపూత వ్యాధులు
4వ పేజీలో... థైరాయిడ్ లోపం గుండె చికిత్సల విజయవంతం
5వ పేజీలో... ప్రశ్నా - సమాధానం హాలో డాక్టర్
6వ పేజీలో... సంక్షిప్త సమాచారం

1వ పేజీ తరువాయి...

# అత్యాధునిక న్యూరో ఎలక్ట్రో ఫిజియాలజీ ల్యాబ్ ప్రారంభం

ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ జరుగుతుందని మరియు న్యూరోసర్జరీ, ఆర్థోపెడిక్ సర్జరీల సమయంలో సమస్యను ఖచ్చితంగా కనుగొని ఖచ్చితమైన చికిత్స చేయవచ్చునని తెలిపారు. అలాగే యాక్సిడెంట్స్ వలన జరిగిన నరాల, వెన్నుపూస, మెదడు గాయలను సూక్ష్మ స్థాయిలో



తెలుసుకొనవచ్చన్నారు. పార్కిన్‌సన్స్ జబ్బు, నరాల బలహీనత మొదలగు నాడీ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులను గుర్తించి వాటికి సరియైన చికిత్సను అందించి ఉపశమనం కలిగించవచ్చునని, అలాగే మధుమేహం, థైరాయిడ్ సంబంధిత వ్యాధుల వలన కండరాలు, నరాలకు సంబంధించిన వ్యాధులను కూడా గుర్తించి వాటికి సరైన చికిత్స అందించవచ్చునని, కంటి, చెవికి సంబంధించిన నరాల మూలాలను గుర్తించి అవి ఏ ప్రదేశంలో దెబ్బతిన్నవి అనే అంశాన్ని ఖచ్చితంగా గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా NATUS Neurology 64 Channel with High Definition Camera Video EEG దీని ద్వారా ఫిట్స్, మూర్ఛ మొదలగు రోగులను 24 గం||ల పాటు పర్యవేక్షణలో ఉంచి ఈ అత్యంత అధునాతన పరికరం ద్వారా వారికి వచ్చిన వ్యాధిని ఖచ్చితంగా నిర్ధారించవచ్చునని, దీని వలన రోగి యొక్క ముఖ, అవయవ కదలికలు మరియు బ్రెయిన్ ఎలక్ట్రికల్ యాక్టివిటి రెండిటి సమన్వయాన్ని చూడవచ్చునని, ఈ అధునాతన పరికరం ద్వారా ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ జరుగుతుందని వివరించారు. హాస్పిటల్ సీఈవో డా|| ఎస్. సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ ఇప్పటికే నెల్లూరు, ప్రకాశం, కడప, చిత్తూరు జిల్లాలోని ప్రజలకు ఒక ప్రాంతీయ వైద్య కేంద్రంగా ఉన్న నారాయణ హాస్పిటల్ మెదడు, వెన్నుపూస, నరాలు, మూర్ఛ, ఫిట్స్ తదితర న్యూరాలజీకి సంబంధించిన వైద్యసేవలు అందించేందుకు భారతదేశంలోనే అత్యున్నత ప్రమాణాలు కలిగిన న్యూరో ఎలక్ట్రో ఫిజియాలజీ ల్యాబ్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా||జి.వీరనాగిరెడ్డి గారు, కో–ఆర్డినేటర్ డా|| సర్వేపల్లి విజయకుమార్ గారు, అడిషనల్ మెడికల్ సూరింటెండెంట్ డా|| బిజురవీంద్రన్, డా|| రామమోహన్ గార్లు, ఏజీఎం భాస్కర్‌రెడ్డి గారు, మార్కెటింగ్ హెడ్ కె.సత్యనారాయణ గారు తదితరులు పాల్గొన్నారు.

1వ పేజీ తరువాయి...

# రొట్టెల పండుగ భక్తుల కోసం నారాయణ ఉచిత వైద్య సేవలు

సందర్భంగా విచ్చేయు భక్తులకోసం ప్రత్యేకంగా 7మంది వైద్య బృందంతో ఔట్ పేషంట్ సేవలు మరియు




అత్యవసర చికిత్సలకై ఇన్ పేషంట్ సేవలు కూడా ఈ శిబిరంలో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అంతే కాకుండా ప్రమాద తీవ్రతను బట్టి మెరుగైన వైద్య చికిత్సల కోసం ఒక అంబులెన్స్‌ను కూడా ఈ శిబిరంలో అందుబాటులో ఉంచడం జరిగిందని అన్నారు. నారాయణ హాస్పిటల్ సీఈవో డా|| ఎస్. సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ వైద్య బృందంతోపాటు 25 మంది పారా మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచి రోగులకు అవసరమైన మందులను కూడా అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అన్ని రకాల ప్రాథమిక వైద్య సేవల తోపాటు అత్యవసర సేవలు కూడా ఈ శిబిరంలో ఉన్నాయని, నారాయణ అందిస్తున్న ఈ సేవలను భక్తులు సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.




ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి గారు, తాళ్లపాక అనురాధ గారు, ఆనం జయ కుమార్ రెడ్డి గారు, చాట్ల నరసింహారావు గారు, ముప్పాళ్ల విజేత గారు, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి గారు, మరియు హాస్పిటల్ ఏజీఎం చౌకచెర్ల భాస్కర్ రెడ్డి గారు, మార్కెటింగ్ హెడ్ కె. సత్యనారాయణ గారు తదితరులు పాల్గొన్నారు.

# పదివేలుదాటిన "ప్రసవాల సంబరం" ఇరవై వేల కుటుంబాలలో "వెల్లివిరిసిన ఆనందం"



గౌరవ మంత్రివర్యులు, విద్యా, వైద్య సంస్థల వ్యవస్థాపకులు డా|| పొంగూరు నారాయణ గారి మాతృమూర్తి శ్రీమతి పొంగూరు సుబ్బమ్మ కోరిక మేరకు 2017లో ప్రారంభమైన మాతృసేవా పథకం లెక్కకు మించి జనాదరణ పొందింది. మహిళ గర్భందాల్చినది మొదలుకొని 9 మాసముల వరకు అవసరమయ్యే అన్ని పరీక్షలు, వైద్య సేవలు, మందులు, పౌష్టికాహారం ఉచితంగా అందిస్తూ అని ప్రాంతాల ప్రజలకు చేరువయ్యి తక్కువ కాలంలోనే పదివేలు పైచిలుకు కాన్పులు విజయవంతంగా పూర్తిచేసి ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయింది.

మాతృసేవా పథకం ప్రయాణంలో సేవలందుకున్న కుటుంబాల ఆనందం చూస్తే నిజంగా గర్వపడాల్సిందే. ఈ ఒక్క విభాగానందే కాక పలు విభాగాలలో అద్భుత వైద్య సేవలను అందుబాటులో వుంచి అవి పక్కాగా ప్రజలకు చేరేలా వ్యవస్థను సిద్ధంచేసిన ఫౌండర్ శ్రీ నారాయణ గారికి ప్రత్యేక నమస్సులు.



మాతృసేవా పథకం ఈ పేరు వింటే బాలింతల కుటుంబాలలో సంతోషం నెలకొంటుంది గర్భందాల్చినది మొదలు కాన్పు జరిగేంతవరకు బాలింతలకు తోడుగా వుంటూ శిశువు ఎదుగుదల, బాలింతలలో ఎదురయ్యే శారీరక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారి ఆరోగ్యం పట్ల పూర్తి జాగ్రత్తను తీసుకుంటుంది. అందుకే మాతృసేవా పథకం ప్రజల మనస్సుల్లో చెరగని ముద్రవేసింది. తక్కువ సమయంలో పది వేలకు పైగా ప్రసవాలను పూర్తిచేసి ఇరవై వేల కుటుంబాలలో వెలుగులు నింపింది. అదే స్ఫూర్తితో మరింత మెరుగైన సేవలతో ముందుకు పోతుంది నారాయణ హాస్పిటల్.

**డా|| యస్. సతీష్ కుమార్**
ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్
నారాయణ హాస్పిటల్



కేవలం కాన్పు కోసమే వేలను ఖర్చు పెట్టాల్సిన ప్రస్తుత తరుణంలో రూపాయి ఆసించకుండా గర్భందాల్చిన రోజు నుండి నవ మాసాలుదాటి ప్రసవం అయ్యేంత వరకు తల్లి బిడ్డ యోగ క్షేమాలను పర్యవేక్షిస్తూ... పరీక్షలు, స్కానింగ్‌లు, మందులు, పౌష్టికాహారం అన్ని ఉచితంగా అందించడం.. ఖర్చు భరించే స్తోమతలేని వారికి ఒక వరమనే చెప్పవచ్చు. గర్భదాల్చినవారు ఈ పథకంలో నమోదై డెలివరీ అయిన లేదా సిజేరియన్ శస్త్రచికిత్స అవసరమైన - అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేసి అవసరమైన వైద్య సేవలు అందించబడతాయి. అలాగే ప్రసవం తరువాత ఒక బేబీ కిట్‌తో పాటు.. వెయ్యి రూపాయలు నగదు కూడా అందిస్తారు. అలాగే శిశువుకు 12 సంవత్సరములు వచ్చేవరకు మెరుగైన వైద్య సలహాలు అందించడం జరుగుతుంది. కాబట్టే ఎక్కువ శాతం మంది ఈ పథకాన్ని ఆశ్రయిస్తున్నారు నారాయణ హాస్పిటల్ అందించే సేవలను ఆనందిస్తున్నారు.

**డా|| కె. హైమావతి**
హెచ్.ఒ.డి., కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల విభాగాధిపతి
నారాయణ హాస్పిటల్



వైద్య రంగంలో వచ్చే మార్పులకు అనుగుణంగా ఆధునిక మిషనరీ వ్యవస్థ, వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉన్నాయి కాబట్టే ఎటువంటి శారీరక సమస్యనైనా వెంటనే నివారిస్తుంది నారాయణ హాస్పిటల్... ఇందులో బాగంగానే ప్రవేశ పెట్టిన మాతృసేవా పథకం అమ్మ కాబోయే మహిళలకు అండగా నిలుస్తుంది... ఆత్మీయంగా పలుకరిస్తుంది. గ్రామీణ పట్టణ ప్రాంతాలలోని కుటుంబాలు ఈ పథకం పట్ల తమ పూర్తి సంతృప్తిని వ్యక్తంచేస్తున్నారంటే హాస్పిటల్ అందించే సేవలు ఎంత మెరుగ్గా వున్నాయో తెలుసుకోవచ్చు. ముఖ్యంగా నవమాసాలు నిండిన గర్భిణీలు ఫోన్ ద్వారా అందించే సమాచారంతోనే రాను పోను ప్రత్యేక వాహనం సిద్ధమవుతుంది. భోజనం మందులు స్కానింగ్ పరీక్షలు ఉచితంగా అందిస్తున్నారు. ఈ పథకాన్ని మరింత ముందుకు తీసుకువెళుతున్నారు.


**డా|| సి. రమామణి**
కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల విభాగం
నారాయణ హాస్పిటల్



మాతృసేవా పథకం ద్వారా ఇక్కడకు వచ్చే మహిళలలో ఎక్కువ భాగం మంది బాలింతగా వున్న సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై పూర్తి అవగాహన రాహిత్యం నెలకొని వుంది. ఈ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు... పాటించవలసిన సూచనలపై వారికి పూర్తి అవగాహన కల్పిస్తూ అవసరమైన మందులు, రక్త పరీక్షలు, భోజనం ఉచితంగా అందిస్తున్నాం. అలాగే శిశువు ఎదుగుదల ఏ విధంగా వుంది అనే విషయాన్ని, పౌష్టిక ఆహారం ప్రాముఖ్యతను తెలియజేస్తున్నాం. ఈ పథకం విజయానికి పూర్తి ప్రోత్సాహం అందిస్తున్న హాస్పిటల్ యాజమాన్యానికి హృదయ పూర్వక నమస్సులు.

**డా|| వి. సీతా లక్ష్మి**
కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల విభాగం
నారాయణ హాస్పిటల్

# పొట్టలో కలత - పేగు పూత
## (ఇన్‌ఫ్లమెటరీ బవెల్ డిసీజ్)





తెలుసుకుందాం..!



డా।। ఎం.జి. శ్రీనివాస్
మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్
నారాయణ హాస్పిటల్

**శరీరం బాగా పనిచేయాలంటే - శక్తి కావాలి..! కణానికి సత్తువ కావాలి..! ఇదంతా మనం తినే ఆహారం ద్వారానే లభిస్తుంది. తిన్న ఆహారం జీర్ణమై అందులోని పోషకాలను శరీరం గ్రహించినపుడే ఇది సాధ్యమౌతుంది. ఈ క్రమంలో ఎక్కడ సమస్య తలెత్తినా జీర్ణ వ్యవస్థపై ఆ ప్రభావం పడుతుంది, రకరకాల సమస్యలకు దారి తీస్తుంది.**

**'పొట్ట ఓ సంశయాల పుట్ట' ఓ పూట ఎక్కడో నొప్పిగా ఉంటుంది, మరోపూట తిన్నది అరిగినట్టనిపించదు, ఒక్కోరోజు ఎందుకో బరువుగా, బిగువుగా అనిపిస్తుంది. ఉన్నట్టుండి ఏదో మెలితిప్పుతున్నట్టు బాధ, లేదంటే లోపల ఏదో గడబిడ. విరేచనాలు పట్టుకుంటాయి. ఇలా పొట్టలో వచ్చే ప్రతి మార్పూ..... ఎందుకో, ఏమిటో అర్థంకాక మనసును విపరీతంగా తొలుస్తుంది.**



Alimentary System - Gastro Intestinal Tract

**చిన్నా చితకా నొప్పులూ, బాధలూ... సంశయాలూ, సంకోచాలు సహజమే వాటి గురించి మరీ అంతగా ఆందోళన చెందాల్సిన పని లేకపోవచ్చు,** కానీ కొన్నిసార్లు పొట్టలో మొదలయ్యే ఉపద్రవాలు... ఎంతకీ వీడకుండా వేధిస్తానే ఉంటాయి. వీటిని ఎట్టి పరిస్థితిలో విస్మరించటానికి లేదు. ముఖ్యంగా దీర్ఘకాలం విరేచనాలు వేధిస్తుంటే దాన్ని అస్సలు నిర్లక్ష్యం చెయ్యకూడదు.

విరేచనాలు, కడుపునొప్పి వంటి బాధలు దీర్ఘకాలం వేధిస్తున్నాయంటే పేగుల్లో తలెత్తుతున్న ఇబ్బందికర మార్పులేవో దానికి కారణం కావచ్చు. ముఖ్యంగా పెద్దపేగుల్లో తలెత్తే వాపు, పూత వ్యాధులు ఇటువంటి బాధలనే తెచ్చిపెడతాయి. వీటినే 'ఇన్‌ఫ్లామెటరీ బవెల్ డిసీజస్' అంటారు. ఒకప్పుడు ఖచ్చితంగా నిర్ధారించుకునే మార్గం లేక వీటిని 'అమీబియాసిస్' వంటి సమస్యలుగా భావించి ఏవేవో వైద్యాలు చేసేవారు. మన పొట్ట లోపల ఏం జరుగుతుందో, సమస్యలకు మూలాలు ఎక్కడున్నాయో పరిశీలించే వెసులుబాటు లేని రోజుల్లో ఈ రోగులు అనుభవించిన ఆవేదనకు అంతులేదు.

**కానీ...** ఇప్పుడు పరిస్థితి సమూలంగా మారిపోయింది. మన పొట్ట ఏమాత్రం మిస్టరీల పుట్ట కాదు, సిగ్మాయిడోస్కోపి, కొలనోస్కోపి, డబుల్ బెలూన్ ఎంటరోస్కోప్, క్రోమో ఎండోస్కోపి వంటి వాటితో మన పేగులను ఆమూలాగ్రం, అణువణువూ క్షుణ్ణంగా పరీక్షించే సదుపాయం ఉందిప్పుడు. ఫలితంగానే పెద్దపేగుల్లో పూత, వాపు, పుండ్లు, క్షయ వంటి సమస్యలను ఇప్పుడు ఖచ్చితంగా నిర్ధారించి వైద్యం చెయ్యటం సాధ్యపడుతోంది. వైద్య రంగం సాధించిన అత్యాధునికమైన పురోగతి ఇది.

**ఎవరికైనా సరే....** 30 రోజులకు మించి విరేచనాలు వేధిస్తున్నాయంటే సమస్య కాస్త మొండిగా, దీర్ఘకాలికంగా మారిందని అర్థం. దాన్ని ఏమాత్రం నిర్లక్ష్యం చెయ్యకుండా లోతుగా పరిశీలించటం చాలా అవసరం. ఒకప్పుడు ఈ దీర్ఘకాలిక విరేచనాల వంటి సమస్యలకు 'అమీబియాలసిస్' వంటివి కారణమవుతున్నాయని భావించే వారు. కానీ ఇటీవలి కాలంలో పేగులను క్షుణ్ణంగా పరీక్షించటానికి అవసరమైన ఎండోస్కోపి, కొలనోస్కోపి పరిజ్ఞానం బాగా అందుబాటులోకి రావటంతో దీర్ఘకాలికంగా విరేచనాల సమస్యలతో బాధపడుతున్న వారిలో ఎక్కువ మందిని పరిశీలించినప్పుడు వారికి పేగు పూత, వాపు (ఇన్‌ఫ్లమెటరీ బవెల్ డిసీజెన్) ఉంటోందని బయటపడుతోంది. పేగుల్లో క్షయ కూడా ఎక్కువగానే కనబడుతోంది.

పెద్దపేగు పూత, వాపు రకరకాలుగా ఎన్నో రూపాల్లో ఉండొచ్చు. పెద్దపేగు లోపల ఎర్రగా వాచి.... పూసినట్లవటం, పుండ్లు పడటం... వాటి నుంచి రక్తస్రావం అవుతుండటం... వీటన్నింటినీ కలిపి పూత వ్యాధులు (ఇన్‌ఫ్లామెటరీ బవెల్ డిసీజస్) గా పరిగణిస్తారు. వీటిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది రెండు రకాలు **1. అల్సరేటివ్ కోలైటిస్.** దీనిలో పేగుల్లో పూత, వాపుతోపాటు పేగుల గోడలకు పుండ్లు కూడా పడుతుంటాయి. కానీ ఇది చాలా వరకూ పెద్ద పేగుకు మాత్రమే పరిమితమవుతుంది. **2. క్రాన్స్ వ్యాధి.** దీనిలో ప్రధానంగా కనబడేది పేగుల్లో పూత, వాపు. ఇది పేగుల్లో ఎక్కడైనా రావచ్చు. ఇక రెండూ కాకుండా పేగుల్లో క్షయ (టీబీ) కూడా రావచ్చు. వీటన్నింటిలోనూ కూడా ముఖ్యంగా కనిపించే లక్షణాలు... కడుపునొప్పి, దీర్ఘకాలం విడవకుండా వేధించే విరేచనాలు. వీటిని నిర్లక్ష్యం చేస్తే పేగులు దెబ్బతిని.... తీవ్ర పరిణామాలు తలెత్తుతాయి. కాబట్టి విడవకుండా విరేచనాలు వేధిస్తుంటే తప్పనిసరిగా ప్రత్యేక నిపుణులైన వైద్యులను సంప్రదించి మరిన్ని పరీక్షలు చేయించుకుని, సమస్యను ఖచ్చితంగా నిర్ధారణ చేయించుకుని, చికిత్స తీసుకోవటం అవసరం.

### లక్షణాలు ఏమిటి

విరేచనాలు, రక్తం పడటం, కడుపునొప్పి, జ్వరం, తీవ్ర అలసట, బరువు తగ్గి పోవటం, ఆకలి మందగించడం, మలద్వారం చుట్టుపక్కల పుండ్లు.చాలా మందిలో ఈ లక్షణాలు ఓ మోస్తరుగానే ఉంటాయి. కొద్దిమందిలో మాత్రం తరచూ జ్వరం, రక్తంతో కూడిన విరేచనాలు, వికారం, భరించరాని కడుపునొప్పి ఉంటాయి. అల్సరేటివ్ కోలైటిస్‌లో విరేచనాల బాధ ఎక్కువ, క్రాన్స్ డిసీజ్‌లో కడుపునొప్పి బాధ ఎక్కువ.

### పేగులకే పరిమితమా


ఎందుకలా జరుగుతుందో ఇప్పటి వరకూ స్పష్టమైన కారణం తెలియదుకానీ... పేగుల్లో వాపు, పూత మొదలైనప్పుడు దీనివల్ల ఒంట్లోని ఇతరత్రా అవయవాలు కూడా ప్రభావితమవుతున్నాయని వైద్యులు గుర్తించారు. ముఖ్యంగా: కళ్లు ఎర్రబడి వాచడం, అరుదుగా చూపు మందగించడం, చర్మం మీద నొప్పితో బుడిపెలు, లేదంటే లోతుగా పుండ్లు పడటం, మోకాలు కీళ్లు, వెన్నుపూసలకు ఆర్థ్రైటిస్ రావచ్చు. ముఖ్యంగా 'ఆంకిలోజింగ్ స్పాండిలైటిస్' రకం వెన్ను బాధలు, ఎముకలు బోలుగా తయారయ్యే ఆస్టియోపొరోసిస్ ఎక్కువ.... పైత్యరస నాళం మూసుకుపోవడం వంటి కొన్ని రకాల లివర్ సమస్యలు. పేగుల్లో వాపు, పూత బాధితుల్లో రక్తహీనత, కిడ్నీలో రాళ్ల బాధ ఎక్కువగా కనబడుతున్నాయి.

### ఎందుకొస్తుందీ పూత

పేగులకు వాపు, పూత వ్యాధులు ఎందుకు వస్తాయో ఖచ్చితంగా చెప్పటం కష్టం. జన్యుపరంగా వంశంలో ఇంతకు ముందు ఉన్నవారికి రావచ్చు. ముఖ్యంగా క్రాన్స్ వ్యాధి జన్యుపరంగా వచ్చే రకం. తల్లిపాలు లేకుండా పోతపాల మీద పెరగటం, రోగ నిరోధక వ్యవస్థ పొరపాటున పేగుల మీద దాడి చెయ్యటం, పేగుల్లో హైడ్రోజన్ సల్ఫైడ్ వంటి రసాయాల స్థాయిలు ఎక్కువగా ఉండటం.. ఇటువంటివన్నీ దోహదం చేస్తుండవచ్చు. ఖచ్చితమైన కారణం తెలియదు కాబట్టి ఈ పూత వ్యాధులు రాకుండా ముందే నివారించుకోవడం కష్టం.

### పరీక్షలు ఎందుకు

కొంత కాలంగా విడవకుండా విరేచనాలు అవుతున్నప్పుడు లోతుగా పరీక్షించాల్సిన అవసరం ఏమిటి ? అన్నది కీలకమైన ప్రశ్న. ఆ విరేచనాలకు కారణం పేగుల్లో వాపు, పూత, పుండ్ల వంటివి కారణమా ? అన్నది ముందే గుర్తిస్తే వెంటనే చికిత్స ఆరంభించి అవి ముదిరిపోకుండా చూడొచ్చు. ఈ సమస్యలు ముదిరితే కడుపులో




విరేచనాలు
Loose motions

బాధలు తీవ్రతరం కావటమే కాకుండా పేగులు మూసుకుపోవడం, లేదా పేగులు సన్నబడిపోవటం, ఆపరేషన్ చేసి పేగుల్లో ఆ భాగాన్ని తొలగించాల్సిన పరిస్థితి కూడా రావచ్చు. కొన్నిసార్లు పెద్దపేగుల్లో ఈ పూత వ్యాధులు క్యాన్సర్‌కు కూడా కారణమవుతున్నాయని గుర్తించారు. కాబట్టి వీటిని సత్వరమే గుర్తించి ముదరకుండా నియంత్రించటం చాలాచాలా అవసరమని గుర్తించాలి.

ఆహారం : పేగు పూత బాధితులు సాధారణ ఆహారం తీసుకోవచ్చు. కొందరికి పాల పదార్థాలు ఇబ్బంది పెడతాయి, వారు వీటిని మానేస్తే మేలు, క్రాన్స్ వ్యాధి బాధితులు మాత్రం పీచు తక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి.

### అల్సరేటివ్ కోలైటిస్




పెద్ద పేగు లోపల వాపు, పూతతోపాటు పుండ్లు కూడా పడుతాయి. చాలా వరకూ పెద్దపేగులకు మాత్రమే పరిమితమవుతుంది. 15-40 ఏళ్ల మధ్య వయస్సు వారికి ఎక్కువ, స్త్రీపురుషులు ఇరువురిలో కనబడుతుంది. దీర్ఘకాలం నిర్లక్ష్యం చేస్తే రక్తస్రావం కావటం, పెద్దపేగు ఉబ్బిపోవటం, రంధ్రాలు పడటం, క్యాన్సర్ వంటి దుష్ప్రభావాలుంటాయి.

**చికిత్స :** ఇది కొంతకాలం తగ్గుతూ, కొంతకాలం ఉధృతమ్యే రకం కాబట్టి దీర్ఘకాలం చికిత్స తప్పదు. దీనికి ప్రధానంగా మెసలాజైన్ వంటి అమినోశాల్సిలేట్లు, రోగనిరోధక వ్యవస్థను అణిచిపెట్టి ఉంచే అజాథియోప్రైన్ వంటి ఇమ్యునో మోడ్యులేటర్స్‌ను సిఫార్సు చేస్తారు. సమస్య తీవ్రంగా ఉండి మందులతో ప్రయోజనం లేని కొందరికి సర్జరీ చేసి ప్రభావితమైన ఆ పేగు భాగాన్ని తొలగించాల్సిన అవసరం కూడా వస్తుంది.

### క్రాన్స్ వ్యాధి

ప్రధానంగా కనబడేది పేగుల్లో పూత, వాపు. ఇది పేగుల్లో ఎక్కడైనా




రావొచ్చు. 20-30 ఏళ్ల మధ్య వయస్సులో ఎక్కువ. పొగతాగేవారిలో ముప్పు ఎక్కువ. నిర్లక్ష్యం చేస్తే చిన్నపేగు మూసుకుపోవడం, మలద్వారం చుట్టుపక్కల చీము గడ్డలు, రంధ్రాలు పడటం, పేగులకు రంధ్రాలు పడటం, రక్తహీనత, పోషకాహార లోపం వంటివి ముంచుకొస్తాయి.

**చికిత్స :** పూర్తిగా నయం చెయ్యటం కష్టం. కానీ పేగుల్లో వాపు, జ్వరం, విరేచనాల వంటివి తగ్గించి వ్యాధిని నియంత్రణలో పెట్టవచ్చు. మందులతో ప్రయోజనం లేకపోతే సర్జరీ చేసి వాపు ఉన్న పేగు భాగాన్ని తీసెయ్యాల్సి ఉంటుంది. కానీ దురదృష్టవశాత్తు కొంతకాలనికి ఆ పక్క భాగంలో మళ్లీ వాపు కనబడే ప్రమాదం ఉంటుంది.

### పేగుల్లో క్షయ

పేగుల్లో క్షయ ఎవరికైనా రావొచ్చు. మన దేశంలో మరీ ఎక్కువ దీని లక్షణాలు చాలా వరకూ పేగుపూత,




వాపు లక్షణాల్లాగే ఉంటాయి. కాబట్టి దీన్ని ఐబీడి నుంచి పూర్తి భిన్నంగా గుర్తించాల్సి ఉంటుంది. చిన్నపేగు, పెద్దపేగు కలిసే చోట ఎక్కువగా కనబడుతుంటుంది. నిర్ధారణ ఖచ్చితంగా చేసి వీరికి క్షయ మందులు వాడితే సంపూర్ణంగా తగ్గిపోతుంది

* * *


# ఆదుర్దాగా వచ్చారు ఆనందంగా వెళ్ళారు

- కిడ్నీ ఫెయిల్యూర్, హార్ట్ ఫెయిల్యూర్ ఉన్న రోగికి గుండె పోటు
- నారాయణలో విజయవంతంగా జరిగిన ఓపెన్ హార్ట్ సర్జరీ



ఇలాంటి వ్యక్తికి విజయవంతంగా శస్త్రచికిత్స చేసి ప్రాణంపోశారు నారాయణ హాస్పిటల్ గుండె శస్త్రచికిత్సల వైద్యులు డా॥ చుండూరు కోదండపాణి రామానుజదాసుడు.

ఒంగోలు పట్టణానికి చెందిన జి. వెంకటసుబ్బారావు (51) కు విపరీతమైన ఆయాసం రావడంతో నెల్లూరు నగరంలోని ఓ ప్రముఖ హాస్పిటల్‌కు వెళ్లారు. అక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహించి, చికిత్స చేసి ఓపెన్ హార్ట్ సర్జరీ కొరకు చెన్నైలోని ఓ ప్రముఖ హాస్పిటల్‌కు వెళ్లమని సలహా ఇచ్చారు. నెల్లూరు నగరంలోని గుండె వ్యాధుల శస్త్రచికిత్సా నిపుణుల గురించి తెలుసుకున్న ఆ కుటుంబ సభ్యులు, నారాయణ హాస్పిటల్‌లోని డా॥ చుండూరు కోదండపాణి రామానుజదాసుడు గారిని కలిసారు. డాక్టరు గారు అతనికి కిడ్నీ సమస్య ఎక్కువగా ఉండడం వలన ముందుగా నెఫ్రాలజీ విభాగానికి పంపారు. నెఫ్రాలజీ విభాగాధిపతి డా॥ కె. ప్రవీణ్ కుమార్ గారు అతనికి పరీక్షలు నిర్వహించి, డయాలసిస్ అవసరమని తెలిపారు. కానీ ఈ రోగికి కిడ్నీ సమస్యతోపాటు గుండెకు సంబంధించిన పంపింగ్ (EF 26%) చాలా తక్కువ ఉన్నందున హీమో డయాలసిస్ కష్టమౌతుందని గ్రహించి, CAPD



(Home Dialysis) చేసేందుకు చిన్న ఆపరేషన్ ద్వారా Cathter ని అమర్చారు. హీమో డయాలసిస్ చేసిన తరువాత పేషంట్ ఆరోగ్య పరిస్థితి కొంచెం మెరుగైనదని నిర్ధారించుకుని తదుపరి బైపాస్ సర్జరీ కొరకు గుండె వైద్య నిపుణుని వద్దకు పంపారు. గుండె శస్త్రచికిత్స నిపుణులు కొన్ని పరీక్షలు చేసి అతనికి బైపాస్ సర్జరీని

> "సాధారణంగా గుండె శస్త్రచికిత్స అంటేనే మనలో ఒకరకమైన ఆందోళన మొదలవుతుంది. అలాంటిది అధిక రక్తపోటుతో బాధపడుతూ, మధుమేహం కలిగి నాలుగు సంవత్సరాలుగా రెండు కిడ్నీలు చెడిపోయి వైద్యం చేయించుకుంటున్న వ్యక్తికి గుండెపోటు వచ్చి, దానికి శస్త్రచికిత్సే మార్గమైతే పరిస్థితి ఎలా ఉంటుంది."

విజయవంతంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా డా॥ చుండూరు కోదండపాణి రామానుజదాసుడు గారు మాట్లాడుతూ వెంకటసుబ్బారావు కు వచ్చిన గుండె సమస్య చాలా తీవ్రమైనదని, అతనికి నిర్వహించిన వైద్య పరీక్షలలో మధుమేహం, అధిక రక్తపోటు, కిడ్నీల సమస్య తోపాటు Severe LV dysfunction, Severe MR, EF 26% గా గమనించి కరోనరి యాంజియోగ్రామ్ ద్వారా LM+DVD గా నిర్ధారించి గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ప్రదాన రక్తనాళంలో సమస్య ఉన్నదని తెలిపారు. ఇలాంటి పరిస్థితిలో శస్త్రచికిత్స చాలా క్లిష్టమైనదని, ఆపరేషన్ అప్పుడు మత్తు ఇచ్చే సమయంలోనే ప్రాణం పోయే అవకాశం ఉంటుందని, వారి కుటుంబ సభ్యులకు వివరించారు. ఓపెన్ హార్ట్ బైపాస్ శస్త్రచికిత్సను నిర్వహించి విజయవంతం చేశామని తెలిపారు. ఈ విజయం వెనుక నెఫ్రాలజిస్ట్‌లు డా॥కొల్లా ప్రవీణ్ కుమార్ మరియు డా॥ వరప్రసాద్,



డా॥ చుండూరు కోదండపాణి రామానుజదాసుడు
C.T.V.S. సర్జన్
గుండె వ్యాధుల శస్త్రచికిత్స విభాగం
నారాయణ హాస్పిటల్



డా॥ కె. ప్రవీణ్ కుమార్
మూత్రపిండ వ్యాధుల విభాగం
నారాయణ హాస్పిటల్

డా॥ రాఘవేంద్ర అలాగే కార్డియాక్ మత్తు వైద్య నిపుణులు డా॥ హరీష్ మరియు కార్డియోథొరాసిక్ సర్జరీ బృందం కృషి ఉందని ఆయన తెలిపారు.

శస్త్రచికిత్స అనంతరం



వెంకటసుబ్బారావు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, నగరంలో నారాయణ హాస్పిటల్ ఉండడం, అందులో డా॥ కొదండపాణి గారి లాంటి వైద్యులు అందుబాటులో ఉండడం తమ అదృష్టమని తెలిపారు. గుండె నొప్పి రాగానే మేము నగరంలోని ఓ ప్రముఖ హాస్పిటల్‌ను సంప్రదించినపుడు వారు పరీక్షలు నిర్వహించి ఈ శస్త్రచికిత్స ఎంత క్లిష్టమైనదో మాకు పూర్తిగా వివరించారని, మేము డా॥ కోదండపాణి గారి గురించి తెలుసుకుని చెన్నై వెళ్లకుండా డాక్టరు గారిని కలిసామని, వారు ఈ కేసును ఒప్పుకుంటే చాలు అనే భావనతో వచ్చామని తెలిపారు. తమ నమ్మకాన్ని ఆదేవుడి ఆశీస్సులతో డా॥ కోదండ పాణి రామానుజదాసుడు గారు నిజం చేశారని వారు భావోద్వేగంతో చెప్పారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో హాస్పిటల్ ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ ఎస్. సతీష్ గారు మాట్లాడుతూ అత్యంత అధునాతన పరికరాలతో, నిపుణులైన వైద్య బృందంతో, క్లిష్టమైన శస్త్రచికిత్సలను సైతం విజయవంతం చేస్తున్నామని, శస్త్రచికిత్సను విజయవంతం చేసిన డా॥ కోదండపాణి రామానుజ దాసుడు మరియు వారి బృందాన్ని అందుకు సహకరించిన నెఫ్రాలజీ విభాగాధిపతి డా॥ ప్రవీణ్ కుమార్ గారిని, మత్తు వైద్య నిపుణులు డా॥ హరీష్ గారిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఏజీఎం భాస్కర్‌రెడ్డి గారు, మార్కెటింగ్ హెడ్. కె. సత్యనారాయణ గార్లు తదితరులు పాల్గొన్నారు.

* * *


## మింగుట పడలేదు... మాట సరిగాలేదు... సిస్ట్రన్క్స్ ఆపరేషన్‌తో - శస్త్రచికిత్స విజయవంతం

● గొంతు భాగంలో సమస్య ● రెండు సంవత్సరముల ఇబ్బందికి ఉపశమనం



డా॥ రమేష్ బాబు
అసిస్టెంట్ ప్రొఫెసర్
చెవి, ముక్కు, గొంతు వ్యాధుల చికిత్సా విభాగం
నారాయణ హాస్పిటల్

కడప జిల్లా బద్వేలు కు చెందిన మురళీకృష్ణ (37) కు గత రెండు సంవత్సరాలుగా మింగడంలో ఇబ్బంది (Dysphagia), మాట



స్వరం మారడం (Change of Voice), గొంతు ముందు భాగంలో గడ్డ పెరుగుదల అనే సమస్యతో నారాయణ హాస్పిటల్‌లోని చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగంలోని డా॥ రమేష్ బాబు గారిని సంప్రదించాడు.

డా॥ రమేష్ బాబు గారు వ్యాధి నిర్ధారణకు అవసరమయ్యే అల్ట్రాసౌండ్ స్కానింగ్, CT-Scan-Neck, Video Laryngo Scopy, మరియు FNAC (గడ్డ సూది పరీక్ష) నిర్వహించి, అరుదుగా Thyro Glosal Cyst అనే పుట్టుకతో థైరాయిడ్ గ్రంధి ఏర్పడటంలో వచ్చే జబ్బుగా నిర్ధారించారు. కానీ ఇతనికి గడ్డ పెరుగుదల పైకి తక్కువగా మరియు గొంతు లోపలికి ఎక్కువగా పెరిగి తనదానికి, మాట్లాడటానికి కష్టతరమయ్యే పరిస్థితిలో ఉన్నాడని పేర్కొన్నారు. అతనికి ఆపరేషన్ అవసరమని వారి కుటుంబ సభ్యులకు తెలుపడంతో అందుకు వారు అంగీకారం తెలిపారు. వెంటనే డా॥ రమేష్ బాబు గారు Modified Sistrunk's Operation అనే పద్ధతి ద్వారా గొంతు పైన మరియు లోపలికి పెరిగిన గడ్డను తొలగించి, తిరిగి ఈ సమస్య పునరావృత్తం కాకుండా ఉండేందుకు Hyodidectomy అనే మరో శస్త్రచికిత్సను అదనంగా చేసి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సమయంలో క్లిష్టతరమైన మత్తు (Difficult Intubation) ఇవ్వడంలో సహకరించిన డా॥ ముషాహిద, డా॥ ప్రభావతి గార్లకు కృతజ్ఞతలు తెలిపారు.


ఈ సందర్భంగా హాస్పిటల్ సీఈవో డా॥ ఎస్. సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ హాస్పిటల్‌లోని చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగంలో నిపుణులైన మా వైద్య బృందానికి అత్యంత అధునాతన పరికరాలను అందుబాటులో ఉంచామని, క్లిష్టమైన శస్త్రచికిత్సలను విజయవంతం చేసేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని, అందుకు సహకరిస్తున్న యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే శస్త్రచికిత్సను విజయవంతం చేసిన చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధుల విభాగపు వైద్య బృందాన్ని ఆయన అభినందించారు.

ఆపరేషన్ అనంతరం కోలుకున్న మురళీకృష్ణ మాట్లాడుతూ తను గత రెండు సంత్సరాలుగా ఈ తీవ్రమైన ఇబ్బందితో బాధపడుతున్నానని, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాలకు కూడా వెళ్లానని, అక్కడి వైద్యులు ఈ ఆపరేషన్‌కు చాలా ఖర్చు అవుతుందని తెలిపారని, అంత ఆర్థికస్థోమత లేకపోవడంతో చివరగా మిత్రుల సలహాతో నారాయణ హాస్పిటల్‌కు రావడం జరిగిందని, ఇక్కడ నేను ఊహించిన దానికంటే ఎక్కువగా చికిత్స అందించారని, అతి తక్కువ ఖర్చుతో ఇటువంటి మెరుగైన వైద్య సేవలు ఎక్కడా పొందలేదని, జీవితంలో నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి, డా॥ రమేష్ బాబు గారికి ఋణపడి ఉంటానని తెలిపాడు.

# మూత్రపిండాల వైఫల్యమా

## డయాలసిస్ అంటే ఏమిటి - అందులో రకాలు

ప్రశ్న - సమాధానం





డా॥ కె. ప్రవీణ్ కుమార్
మూత్రపిండ వ్యాధుల విభాగం
నారాయణ హాస్పిటల్

**ప్ర : హోమ్ డయాలసిస్ అంటే ఏమిటి ?**

జ : డయాలసిస్ అన్నది రక్తం నుండి వ్యర్థాలు మరియు అదనపు నీటిని తొలగించు ఒక ప్రక్రియ. సాధారణంగా మూత్రపిండాల వైఫల్యం ఉన్న వ్యక్తులలో ఆ మూత్రపిండాల పనితీరుకు ఇది ఒక కృత్రిమ భర్తీగా ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ఈ డయాలసిస్‌లు రెండు రకాలు అవి 1) హీమో డయాలసిస్ (హెచ్.డి), 2) పెరిటోనియల్ డయాలసిస్ (పి.డి) రెండూ కూడా రక్తం నుండి వ్యర్ధ పదార్థాలు మరియు అదనపు నీటిని భిన్న మార్గాలలో తొలగించును. హెచ్.డి డయాలిసిస్ రకంలో రోగి యొక్క రక్తం ఒక డయాలసిస్ యంత్రం యొక్క రక్త అర ద్వారా పంప్ చేయబడి, దానిని సెమీపెర్మియబుల్ మెంబ్రేన్ కు బహిర్గతపరచబడును. ఈ విధంగా రక్తములోని వ్యర్ధ పదార్థాలు మరియు అదనపు నీటి వడపోత చేయడాన్నే డయాలసిస్ అంటారు. పెరిటోనియల్ డయాలసిస్ అనేది శరీరంలోపల జరుగును. పెరిటోనియల్ మెంబ్రేన్ అనే ఒక సన్నని పొర పొత్తికడుపు పంక్తికి కట్టియుండును. ఈ పొర పొత్తి కడుపు కుహరము లోపల సరిపోవు అవయవాలను కూడా కప్పియుంచును మరియు అది సెమీపెర్మియబుల్‌గా (అర్ధ ప్రవేశము) కూడా ఉండును. పెరిటోనియల్ డయాలసిస్ సమయంలో రక్తం వడపోయుటకు ఈ పొరను ఉపయోగించును. నీరు మరియు మిగులు వ్యర్థాలు, పెరిటోనియల్ పొర గుండా, పొత్తికడుపు కుహరంలోని డయలైసేట్‌లోని తరలిపోవును.



**ప్ర : ఇది ఎలా సంభవిస్తుంది ?**

జ : మొదట, కాథెటర్ అనే చిన్న పాటి మెత్తటి గొట్టం (ట్యూబ్) పొత్తికడుపు గోడ ద్వారా పెరిటోనియల్ కుహరంలోనికి శస్త్రచికిత్సతో ఉంచబడును. పొత్తి కడుపులోని ఈ శాశ్వత ట్యూబ్ ద్వారా ద్రవం ప్రవేశ పెట్టబడును మరియు రోజు అంతటా క్రమమైన మార్పిడులు ద్వారా బయటకు పంపబడును. ఉంచబడిన కాథెటర్ యొక్క రకాన్ని బట్టి ఈ శాశ్వత ప్రవేశం సాధారణంగా ప్రక్రియకు 10-14 రోజుల తర్వాత పెరిటోనియల్ డయాలసిస్ చికిత్సకు ఉపయోగించబడును. కాథెటర్ డయాలసిస్ ద్రావణాన్ని పెరిటోనియల్ కేవిటీలోకి ప్రవహించనిస్తుంది. అప్పుడు పెరిటోనియల్ కేవిటీ 2 నుంచి 3 లీటర్ల ద్రవంతో నింపబడుతుంది. ఇంత ద్రవాన్ని సాధారణంగా చాలా మంది వయోజనులు సులభంగా భరించగల్గుతారు. ఒక సారి డయాలసిస్ ద్రావణం పెరిటోనియల్ కేవిటీలోకి చేరుకున్నదంటే వ్యర్ధ ఉత్పాదనలు రక్త ప్రవాహం నుంచి పెరిటోనియల్ పొర గుండా ప్రవహించి డయాలసిస్ ద్రావణంలోకి వెళుతాయి. అక్కడ నుంచి వ్యర్ధ పదార్థాలు శరీరం నుంచి బయటకి తొలగించబడతాయి. దీనిని పెరిటోనియల్ డయాలసిస్ ఎక్స్చేంజ్ యొక్క డ్వేల్ ఫేజ్ అంటారు. ఒక్కొక్కసారి కొద్ది గంటలపాటు ఉండవచ్చును. ఆ తరువాత వాడేయబడిన డయాలసిస్ సొల్యూషన్‌ని పెరిటోనియల్ కేవిటీ నుంచి బయటకు తీసివేసి, దాని బదులు తాజా సొల్యూషన్‌ని నింపుతారు. డయాలసిస్ సొల్యూషన్‌ని బయటకి ప్రవహింపజేసి, దాని బదులు తాజా సొల్యూషన్‌ని నింపడాన్ని ఒక ఎక్స్చేంజ్ (మార్పిడి) లేదా సైకిల్ అంటారు. రోజుకి ఎన్ని సైకిల్స్ అవసరం అవుతాయన్నది ఎంచుకొన్న పి.డి రకం మరియు చికిత్సా ప్రణాళిక పైన ఆధారపడి ఉంటుంది.

**ప్ర : మూత్ర పిండం పాడైనప్పుడు దానికి పి.డి ఒక చికిత్సా?**


జ : ఏ డయాలసిస్ రూపం కూడా మూత్రపిండ వైఫల్యానికి (కిడ్నీ ఫెయిల్యూర్) చికిత్స కాదు. అయితే గత 30 ఏళ్లల్లోను వైద్య చికిత్సా రంగంలోని ముందంజల వల్ల డాక్టర్లు కొన్ని సామాన్య మూత్రపిండ పనులను నకలు (డూప్లికేట్) చేయడానికి వీలు అయింది. పి.డి ఈ పురోగతులలో ఒకటి.

**ప్ర : పెరిటోనియల్ డయాలసిస్ రకాలు ఏవి ?**

రెండు రకాలు ఉన్నవి అవి కంటిన్యూస్ ఏంబ్యులేటరీ పెరిటోనియల్ డయాలసిస్ (CAPD), ఆటోమేటెడ్ పెరిటోనియల్ డయాలసిస్ (APD)

**ప్ర : కంటిన్యూస్ ఏంబ్యులేటరీ పెరిటోనియల్ డయాలసిస్ (CAPD) అంటే ఏమిటి ?**


జ : చికిత్స చేస్తున్న మూత్రపిండ చికిత్సా నిపుణుడు సిఫార్సు చేసిన ప్రకారం రోజుకి అనేక ఎక్స్చేంజ్‌లు. ఒక ప్రక్రియ ద్వారా సీఏపీడీ పనిచేయును ప్రారంభానికి ఒక కాథెటర్ యొక్క ఒక మొన పొత్తి కడుపులోను మరియు మరియొకటి చర్మం నుండి ముందుకు చొచ్చుకుని వచ్చునట్లు శస్త్రచికిత్సతో దూర్చబడును. మీ పి.డి కాథెటర్ అటు పిదప ఒక ట్యూబింగ్ సెట్టుతో జత చేర్చబడును. మునపటి మార్పిడి నుండి ఉదరములో ఉండే ద్రావణం, మొదట పెరిటోనియల్ కుహరం నుండి ముందుగా జత చేర్చబడిన ఒక సంచిలోనికి బయట కారిపోనీయవలెను. మీ పెరిటోనియల్ కావిటీ (కుహరం) నుండి ఆ ద్రవం పూర్తిగా కారిపోయిన తర్వాత తాజా డయాలసిస్ ద్రావణం సూచించిన పరిమాణపు తాజా ద్రవంతో పెరిటోనియల్ కావిటీని నింపుతూ కాథెటర్ ద్వారా ప్రవహించును. ఈ మొత్తం పరిమాణం డ్వేల్ అని సూచించబడుతుంది. అలానే ఆ ద్రవం డయలైసేట్ అని సూచించబడును. అప్పుడు బ్యాగ్‌లను ట్యూబింగ్ సెట్‌ని ఊడదీసి పారవేస్తారు. డ్వేల్ సమయంలో ద్రవం పెరిటోనియల్ కేవిటీలో ఉండిపోయిన సమయంలో వాస్తవమైన డయాలసిస్ లేదా వ్యర్ధపదార్థాలు, ఫ్లూయిడ్ వడపోత పని జరుగుతుంది. ఇప్పుడు మీరు మీ రోజూ వారి కార్యకలాపాలను హాయిగా జరుపుకుంటూ అనందించవచ్చును. మరో పక్క మీ పెరిటోనియల్ కావిటీలో డయాలసిస్ జరుగుతూ ఉంటుంది. ప్రతి మార్పిడికి దాదాపు 30-40 నిమిషాలకు కొనసాగును మరియు రోజుకు చేయబడు మార్పిడి సంఖ్యను బట్టి, ప్రతి 4-6 గంటలకు చేయబడును. మీరు మీ ఇష్టానుసారంగా ఇంట్లో, పని ప్రదేశంలో, లేదా హాలిడేకి వెళ్లినపుడు జరుపుకొనే స్వేచ్ఛ లభిస్తుంది. కాబట్టి మీరు డయాలసిస్ ప్రారంభించడానికి ముందు ఏ విధంగా పని ప్రదేశంలో స్కూలు, ప్రయాణం, హాబీలు ఇతర కార్యకలాపాలతో జీవితాన్ని ఆనందించారో అదేవిధంగా ఆనిందిస్తూ ఉండవచ్చును.



Continuous Ambulatory Peritoneal Dialysis

**ప్ర : ఆహారం మాట ఏమిటి ? ఏమైనా మార్గదర్శకాలున్నాయా ?**

జ : అవును, మీరు ఏమితింటున్నారో చూసుకోవాలి. కాని అన్ని రకాల డయాలసిస్ కూడా తిండిని కొంతవరకు పరిమితం చేస్తుంది. పి.డి. వల్ల మీరు ఏది తినవచ్చునన్న విషయంలో మరింత స్వేచ్ఛ వుంటుంది. ప్రొటీన్, నీరు, పొటాషియం వంటివి మరింతగా తీసుకోవచ్చు. తగినంత ప్రొటీన్‌తో సరితూగే ఆహారం తినడం మంచిది. మీకు చికిత్స చేస్తున్న నెఫ్రాలజిస్ట్ డయాలసిస్ కాలంలో మీ ఆహార పద్ధతులలో, ఆహారపు అలవాట్లలో మార్పులు సూచిస్తారు.





ACT సిటీ ఛానల్‌లో
ప్రతివారం మీ డాక్టర్



హలో.. డాక్టర్ గారు నమస్తే

ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు, జబ్బుల పట్ల ప్రజలకున్న సందేహాలను, అపోహాలను నివృత్తి చేసేందుకు నారాయణ హాస్పిటల్ వారు నిర్వహిస్తున్న మరో వినూత్న కార్యక్రమం "ఈవారం మీ డాక్టర్" ఈ కార్యక్రమం ప్రతి ఆదివారం సాయంత్రం 5 గంటలకు యాక్ట్ సిటీ ఛానల్ నందు ప్రసారమౌతుంది. ఇందులో వైద్యులు ప్రజలకు ఉన్న సందేహాలను తక్షణం నివృత్తి చేస్తారు. ఆ వివరాలు మీ కోసం..



తేది 28-10-2018
డా॥ ఎన్.ఎ. సాయికిరణ్ విభాగం: న్యూరోసర్జరి

తేది 4-11-2018
డా॥ శివప్రసాద్ విభాగం: కీళ్ళు, ఎముకలు

తేది 11-11-2018
డా॥ ఆర్ గోకుల కృష్ణన్ విభాగం: చిన్నపిల్ల అత్యవసర విభాగం

తేది 18-11-2018
డా॥ లక్ష్మీ శ్రీనివాస్ విభాగం: గుండె వ్యాధులు



## స్పెషలిస్ట్ డాక్టర్ల కేరాఫ్ అడ్రస్!

అన్ని రకాల వైద్య పరీక్షలకు వన్ & ఓన్లీ డెస్టినేషన్ !!
ఇప్పుడు నెల్లూరు పొగతోటలో...

నారాయణ ఎమర్జెన్సీ కేర్ 24/7
72888 89696

# నారాయణ స్పెషాలిటి క్లినిక్స్ & డయాగ్నోస్టిక్ సెంటర్

* అన్ని స్పెషాలిటి మరియు సూపర్ స్పెషాలిటి విభాగాలలో అగ్రశ్రేణి డాక్టర్లచే వైద్యసేవలు
* అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దబడిన ల్యాబొరేటరీ
* ఇంటివద్దకే నర్సింగ్ కేర్, శాంపిల్ కలెక్షన్ మరియు మెడిసిన్ డెలివరీ
* అన్ని వేళలా అందుబాటులో ఎమర్జెన్సీ కేర్
* 24 గంటలు ఫార్మసీ సేవలు
* ప్రివెంటివ్ హెల్త్‌కేర్ చెకప్ ప్యాకేజెస్

## Day Clinics (9 am to 9 pm)



డా॥ బాసం వేణుగోపాల్
M.B.B.S., M.D., D.M (Neuro)
కన్సల్టెంట్ న్యూరో ఫిజిషియన్

డా॥ మహేష్
MBBS , MD (General Medicine)
జనరల్ ఫిజిషియన్ & షుగర్ వ్యాధి నిపుణులు

డా॥ నూకల సునీల్ కుమార్
MBBS, DTCD, DNB
పల్మనాలజిస్ట్ & స్లీప్ స్పెషలిస్ట్

డా॥ కె.యు. కీర్తి
MBBS, D.ch. (Pediatrics)
పిడియాట్రిషన్

డా॥ కరుణ కుమార్ రెడ్డి
MBBS, MS (General Surgery)
జనరల్ & ల్యాప్రోస్కోపిక్ సర్జన్

డా॥ బి. శ్రీకాంత్
MBBS, MS (Ortho)
ఆర్థోపెడిక్ సర్జన్

డా॥ షేక్ షంషేర్
MBBS, MS (ENT Surgeon)
చెవి, ముక్కు & గొంతు వ్యాధి నిపుణులు

డా॥ హాసిని
MBBS, MS (OBGY)
గైనకాలజిస్ట్

డా॥ సి.హెచ్. సాహితి
MBBS, MD (DVL)
డెర్మటాలజీ & కాస్మటాలజీ

డా॥ యం. విజయ కీర్తి
MBBS, MS (Opthal)
ఆప్తాల్మాలజి

డా॥ యం. వెంకటేష్
MBBS, MD (Radiology)
రేడియాలజిస్ట్

డా॥ లక్ష్మయ్య
BDS, MDS
ప్రోస్థోడాంటిస్ట్ & ఇంప్లాంటాలజిస్ట్



నారాయణ డయాగ్నోస్టిక్ సెంటర్



24/7 ఎమర్జెన్సీ కేర్

## నారాయణ స్పెషాలిటి క్లినిక్స్ & డయాగ్నోస్టిక్ సెంటర్

16-2-227, గాంధీనగర్, సండే మార్కెట్ దగ్గర, పొగతోట, నెల్లూరు.
ఫోన్: 0861-2358999, 2358912, 7288889689

---

## NAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్



దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

NABL వారి ప్రమాణాలు పాటిస్తూ వారి ఆమోదం పొందిన లాబొరేటరీలు

# నారాయణ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్

చింతారెడ్డిపాలెం, నెల్లూరు

పడకలు : 1,440
ప్రత్యేక విభాగాలు : 25
ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200
ఆపరేషన్ థియేటర్లు : 23
బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ,
ఐసియూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు

## సంప్రదించవలసిన అధికారులు

డా॥ జి. సుబ్రహ్మణ్యం (డైరెక్టర్)
డా॥ ఎస్. విజయ్ కుమార్ (కో-ఆర్డినేటర్)
డా॥ ఎస్. సతీష్ కుమార్ (సి.ఇ.ఒ / ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్)
డా॥ బిజు రవీంద్రన్ (అడిషినల్ మెడికల్ సూపరింటెండెంట్)
డా॥ డి. రామ మోహన్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్)
సి.హెచ్. భాస్కర్ రెడ్డి (ఎ.జి.ఎం)

## హాస్పిటల్‌లోని విభాగాలు

ఆదునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి... నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

### సూపర్ స్పెషాలిటీ విభాగాలు

* గుండె సంబంధిత వ్యాధులు
* గుండె శస్త్రచికిత్సలు
* మెదడు నరాల చికిత్సలు
* మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు
* కిడ్నీ వ్యాధులు
* మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్స
* ఎండో క్రైనాలజి
* ఉదరకోశ వ్యాధులు
* ఉదరకోశ శస్త్రచికిత్సలు
* ప్లాస్టిక్ సర్జరి
* నియోనెటాలజి

### స్పెషాలిటీ విభాగాలు

* సాధారణ వ్యాధులు
* శస్త్ర చికిత్సలు
* కీళ్ళు, ఎముకల చికిత్స
* అత్యవసర చికిత్స
* కాన్పులు మరియు గర్భకోశవ్యాధులు
* చిన్నపిల్లల వ్యాధులు
* కంటి వ్యాధులు
* శ్వాసకోశవ్యాధులు
* చెవి, ముక్కు, గొంతు వ్యాధులు
* చర్మవ్యాధులు
* మానసిక వ్యాధులు
* దంత వ్యాధులు
* రేడియాలజి
* అనస్థీషియా